# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 500 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.28.10.2025 పేజీలు : 6 వెల : రూ.4







## ఐదేళ్ల తర్వాత భారత్- చైనా మధ్య విమాన సర్వీసులు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

ఐదేళ్ల తర్వాత భారత్–చైనాల మధ్య నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభమయ్యాయి. ఇండిగోకు చెందిన ఓ విమానం 176 మంది ప్రయాణికులతో ఆదివారం కోల్కతా నుంచి చైనాలోని గ్వాంగ్జెకు బయల్దేరింది. ఇక 2020 మార్చి వరకు రెండు దేశాల మధ్య విమానాలు నడిచాయి. కొవిడ్ పరిస్థితులు, గల్వాన్ ఘర్షణల నేపథ్యంలో నిలిచిపోయాయి.


S.S. MINI
సూపర్ మార్ట్ అమ్మబడును
అడ్రస్ : న్యూ ఆరోగ్య హాస్పిటల్ ప్రక్కన, జమ్మిబండ రోడ్, ఖమ్మం.
Contact : 8522822750, 9000005078


నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

## డాక్టరేట్ అందుకున్న నివాస్ న్యూస్ చైర్మన్ డా. ప్రకాశ్ జాదవ్‌కు అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి శ్రీ శ్రీ శ్రీ తాండ్ర రామ్ ప్రసాద్ గురు స్వామి ఘనంగా సన్మానించారు.













**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ప్రజాసేవకు అంకితమైన జర్నలిజంలో విశేష సేవలు అందిస్తున్న నివాస్ న్యూస్ ఛానల్ చైర్మన్ డా. ప్రకాశ్ జాదవ్ ఇటీవల డాక్టరేట్ బిరుదు అందుకున్న సందర్భంగా అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి శ్రీ శ్రీ శ్రీ తాండ్ర రామ్ ప్రసాద్ గురు స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి,పీఠంపై ఆహ్వానించిన ప్రకాశ్ జాదవ్ ను పట్టు వస్త్రాలతో ఘన సన్మానం చేశారు.

గురు స్వామి మాట్లాడుతూ... నివాస్ న్యూస్ చానెల్ చైర్మెన్ ప్రకాశ్ జాదవ్ మీడియా ద్వారా సమాజానికి నిజమైన సమాచారాన్ని అందిస్తూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే కృషి చేస్తున్నారు. జర్నలిజం రంగంలో ఆయన కృషి ఎంతో ప్రేరణాత్మకం అని పేర్కొన్నారు.

సన్మాన కార్యక్రమంలో సమితి సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో, అయ్యప్ప భక్తుల నినాదాలతో ఉత్సాహంగా సాగింది.

ఈ సందర్భంగా నివాస్ న్యూస్ చానెల్ చైర్మెన్ మాట్లాడుతూ.. ఈ గౌరవం నా వ్యక్తిగత విజయమే కాదు, మీడియా రంగం మొత్తం కృషికి లభించిన గుర్తింపు. సమాజానికి నిజమైన సమాచారాన్ని అందించే దిశగా మా నివాస్ న్యూస్ నిరంతరం ముందుకు సాగుతుంది" అని అన్నారు. ఇదే సందర్భంలో మీడియా మిత్రులు, నివాస్ న్యూస్ రిపోర్టర్స్, జిల్లాలోని పలువురు ప్రముఖులు ఆయనను ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు










# మహిళ సంఘాల భూమిని కాపాడాలని హనుమకొండ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

## భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి






నివాస్ న్యూస్ ప్రతినిధి

హనుమకొండ హసన్ పర్తి మండలం మునిగిపల్లె గ్రామ గ్రామైక్య ద్వాక్రా సభ్యులకు భూములను రక్షించాలని ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాయక్ మునిపల్లె గ్రామ అధ్యక్షులు నదునూరి కిషన్ మాట్లాడుతూ.. 2004వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వము చింతగట్టు రెవెన్యూ గ్రామ శివారు సర్వేనెంబర్ 120C మరియు 120D/1 లలో 12 ఎకరాల 30 గుంటల భూమిని కేటాయించడం జరిగింది అప్పటి ఎంఆర్ఓ సర్వే చేసి హద్దులు వేయడం జరిగింది అదేవిధంగా డి ఆర్ డి ఏ ద్వారా మోటరు కరెంటు పోల్స్ వేసి ఆ భూమిలో ఉన్న చెట్లను కొట్టివేసి చదును చేసుకుని పంటలు పండిస్తూ గత 20 సంవత్సరాల నుండి కాస్తులో ఉంటున్నాము గత పది రోజుల క్రితం చింతగట్టుకు చెందిన నద్దునూరి నాగరాజు మా భూమిలో ఉన్నటువంటి మోటారు కరెంటు స్తంభం ధ్వంసం చేయడం జరిగింది భూమి చుట్టూ ఫంక్షనింగ్ చేసి అందులో ఉన్నటువంటి మట్టిని అమ్ముకుంటున్నారు మహిళా సంఘాలకు కేటాయించిన భూమిని కబ్జాకు పాల్పడుతున్న నాగరాజు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మహిళా సంఘాల సభ్యులకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు నదునూరి సరోజన స్వప్న సులోచన ఐలమ్మ స్వరూప సంధ్య యమునా సంఘాల సభ్యులు పాల్గొన్నారు


# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నేతలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులోని వినాయక కాటన్ మిల్ నందు స్థానిక మంత్రివర్యులు. వాకిటి శ్రీహరి ఆదేశానుసారం సోమవారం. పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎక్స జడ్పీటీసీ గవినోళ్ల లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్ వీరు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పత్తి కొనుగోలు చేసి వారికి ఎటువంటి ఇబ్బంది ఉన్న పై అధికారులకు తెలియజేయ్యాలని తెలియజేశారు మరియు రైతులకు మద్దతూ ధర ఇవ్వాలని కోరారు ఇట్టి కార్యక్రమం లో ఏ ఎం సి డైరెక్టర్లు శ్రీనివాసులు రంజిత్ రెడ్డి ఫయాజ్ షాలం ఆంజనేయులు మహేష్ టీ నాగరాజు ఉట్కూర్ మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాష్ చందాపురం రాములు రామ్ రెడ్డి మార్కెట్ శాఖ కార్యదర్శి భారతి లింగప్ప సూపరవైజర్ గారు మార్కెట్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులపై డీఈవోకు ఫిర్యాదు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ మండలం దాసర్ దొడ్డి పభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులపై సోమవారం నారాయణపేటలో డీఈవో గోవిందరాజుకు ఫిర్యాదు చేశారు. మొత్తం 7 మంది టీచర్లు ఉండగా వీరిలో ఇద్దరు సెలవుపై వెళ్లారు. మిగతా వారు వారికి ఇష్టమొచ్చినట్లు పాఠశాలకు వచ్చి వెళు న్నారని, కేవలం ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే వస్తున్నారని డీఈవోకు చెప్పారు. గైర్హాజరు అవుతున్న ఉపాధ్యా యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

# వరుసగా రెండవసారి అదే..షాప్.., యువకుడిని వరించిన అదృష్టం..



నివాస్ న్యూస్ ప్రతినిధి

మహేశ్వరం మండలంలోని మంకల్ ప్రాంతానికి చెందిన పద్మారావు గతంలో కూడా వైన్స్ దక్కించుకున్నాడు. అదేవిధంగా ఈసారి కూడా అతడు కడ్తాల్ లోని షాపు నంబర్ 100 కోసం దరఖాస్తు చేసుకున్నాడు. రెండోసారి కూడా అతడిని అదృష్టం వరించింది. సోమవారం శంషాబాద్ పట్టణంలో నిర్వహించిన లక్కీ డ్రాలో అతడి సీరియల్ నెంబర్ను అదృష్టం వరించింది. ఈసారి కూడా అతడికి వైన్ షాపు దక్కడంతో సంతోషం వ్యక్తం చేశాడు. గతంలోనూ ఈసారి కూడా అతడు కేవలం ఒకే దరఖాస్తు చేసుకోవడం గమనార్హం.

# డబుల్ ధమాకా...!!!

## ఒక్క మహిళ.. రెండు మద్యం దుకాణాలు..



నివాస్ న్యూస్ ప్రతినిధి

నిర్మల్ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న గుర్రాల హారిక అనే మహిళ లక్ష్మణచందా, పొనకల్ గ్రామాల్లో రెండు మద్యం దుకాణాలకు టెండర్లు వేసింది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో నేడు లక్కీ డ్రా పద్ధతిలో దుకాణాలు ఖరారు చేయగా ఆమె ఆ..రెండు షాపులు దక్కించుకున్నది. ఈ సందర్భంగా లక్కీ లేడీ అంటూ ఆమెను అక్కడ ఉన్నవారు అభినందించారు.

# అదృష్టజంట..!!!

## భార్యాభర్తలను వరించిన మద్యందుకాణాలు..



నివాస్ న్యూస్ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తీసిన మద్యం టెండర్ల డ్రాలో భార్యాభర్తలను అదృష్టం వరించింది. వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన ఎలికట్టి భరత్ కు గెజిట్ నెంబర్ 21లో ఆయన భార్య శ్రావణికి గెజిట్ నెంబర్ 13 లో షాపులు దక్కించుకున్నారు.

# కాకినాడకు రెడ్ అలర్ట్

కాకినాడకు : మొంథా తుపాను నేపథ్యంలో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. కాకినాడ, ఏలూరు, విశాఖ, శ్రీకాకుళంలో సోమవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం ఉన్నందున కాకినాడకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. సముద్ర తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. మత్స్యకారులెవ్వరూ వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంతర్వేది వద్ద 500 మీటర్ల మేర సముద్రం వెనక్కి వెళ్లింది. కాకినాడ–ఉప్పాడ బీచ్ రోడ్డుపై రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోని బర్రా గుహలను, డుంబ్రిగుడ మండలంలోని చాపరాయి జలపాతాన్ని, ఇతర పర్యాటక ప్రాంతాలను అధికారులు మూసేశారు. ఢిల్లీ నుంచి విశాఖకు రావాల్సిన ఇండిగో విమానాన్ని సోమవారం ఉదయమే దారి మళ్లించారు. మంగళవారం దాదాపు ఇండిగో, ఎయిర్ ఇండియా విమానాలన్నింటినీ అధికారులు రద్దు చేశారు. విశాఖ మీదుగా నడిచే 29 రైళ్లను రద్దు చేశారు. శ్రీకాకుళంలో జిల్లా గారలో అత్యధికంగా 52 మి.మీ వర్షం కురిసింది. కంచిలిలో అత్యల్పంగా 1.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల సంతాపం



నివాస్ న్యూస్ ప్రతినిధి

కూసుమంచి మాజీ ఎం. పి.టి.సి మాదాసు ఉపేందర్ గారి అన్నగారైన మాదాసు వెంకన్న ( వెంకులు) అనారోగ్య కారణంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారు జామున మరణించినారు కూసుమంచి లోని వారి స్వగృహం ఎస్.సి కాలని లోని వారి పార్ధివ దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్,భూక్యా సురేష్ నాయక్,బానోత్ పీర్యా నాయక్, గుండా విజయ్ పాల్ రెడ్డి,బెల్లంకొండ శరత్ గౌడ్,మొహమ్మద్ శంషుద్దీన్, అంతోటి వెంకన్న,గుండా భూపాల్ రెడ్డి,కందుల వెంకన్న,గుండా లింగారెడ్డి,షేక్ నాగుల్ మీరా,గుండా రజినీ రెడ్డి,బెల్లంకొండ కిరణ్ గౌడ్,చెన్ను రవి, గుండా బుచ్చిరెడ్డి,నాగిరెడ్డి రంగారెడ్డి,కనకం యాకుబ్, కందుల మల్లయ్య, అలేటి రాంబాబు , మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్గది NP చారి కళ్లెం శేశిరెడ్డి తరులు పాల్గొని సంతాపం ప్రకటించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క





ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 27

ములుగు జిల్లా కేంద్రంలోని సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి ఆధ్వర్యంలో ములుగు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు మంత్రి సీతక్క మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు విషయంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా రైతులకు సహకరించాలని నిర్వహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,రాష్ట్ర నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, పి ఏ సి ఎస్ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మంత్రి సీతక్క





ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 27

మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండం రవీందర్ రెడ్డి ని ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఈ రోజు ములుగు జిల్లా కేంద్రంలోని డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి కి కార్యవర్గ సభ్యులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్ట పడి పని చేసిన వారికి గుర్తిపు వాటంతట అవే వస్తాయని పార్టీ కోసం పని చేసిన వారిని పార్టీ ఎప్పుడూ మరిచిపోదని అన్నారు కొండం రవీందర్ రెడ్డి గతంలో మండల పార్టీ అధ్యక్షునిగా కూడా పని చేశారని వారికి ఆత్మ కమిటీ చైర్మన్ పదవి రావడం సంతానంగా ఉందన్నారుఆత్మ కమిటీ చైర్మన్ గా,కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయిన వారు రైతులకు కావలసిన సేవలు అందించి వారికి అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చాలని చూసించారు ఆత్మ కమిటీలో ఎన్నికయిన వారందరికీ మరొక సారి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య ,టిపిసిసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,రాష్ట్ర నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ నాయకులు,యూత్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు మహిళ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు చైర్మన్లు డైరెక్టర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో సీఎం రేవంత్‌కు దక్కని చోటు. అందువల్లేనా?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

తెలంగాణ : బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల చేసింది. అయితే ఇందులో తెలంగాణ నుండి ఒక్కరిని కూడా జాబితాలో చేర్చకపోవడం గమనార్హం. సీఎం రేవంత్ బిహార్ ప్రజలను అవమానించారని ఎన్నికల వ్యూహకర్త జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ ఆరోపించిన విషయం తెలిసిందే. అలాగే రేవంత్‌ను బిహార్‌లో అడుగుపెట్టనివ్వమన్నారు. రేవంత్‌న్ను ఓడించడానికి తాను తెలంగాణకు వస్తానని, దీన్ని మోదీ కూడా ఆపలేరని వ్యాఖ్యానించారు. ఈ ఎఫెక్ట్‌తోనే సీఎం రేవంత్‌ను పార్టీ అధిష్టానం పక్కన పెట్టిందనే చర్చ జరుగుతోంది.

## చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్!



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఏపీకి తుపాను మొంథా గండం పొంచి ఉండటంతో కేంద్రం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇవ్వడానికి మోదీ ఫోన్ చేశారు. తుపాన్ సన్నద్ధతలు, కేంద్ర బృందాలు అందిస్తున్న సహకారం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదీకి వివరించినట్లుగా తెలుస్తోంది. తుపాన్ మొంథా ప్రభావం కోస్తాపై తీవ్రంగా ఉండే అవకాశాలుకనిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా చోట్ల వర్షాలు ప్రారంభమయ్యాయి. కోస్తాలో మేఘాలు కమ్ముకున్నాయి. మంగళవారం, బుధవారం పరిస్థితి తీవ్రంగా ఉంటుందని వాతావరణ నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పరిస్థితి తీవ్రంగా ఉంటుందని భావిస్తున్న ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను మోహరింప చేశారు. తుపాను వచ్చి వెళ్లిపోయాక వీలైనంత వేగంగా కరెంట్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల్ని అందుబాటులోకి తీసుకు రావడానికి ఇప్పటికే పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యారు. అవసరమైన సరంజామాను రెడీ చేసుకున్నారు. కేంద్రం కూడా ఎలాంటి సాయం అయినా అందించేందుకు సిద్ధంగా ఉండటంతో.. వీలైనంత మేర నష్టం తగ్గించడానికి ప్రభుత్వ యంత్రాంగం శ్రమిస్తోంది

## చిరంజీవి ఫోటోలు మార్ఫింగ్ అశ్లీల వీడియోలుగా మార్చి!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

మెగాస్టార్ చిరంజీవి డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఆయన ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలుగా రూపొందించి సోషల్‌మీడియా, వెబ్‌సైట్లలో పోస్ట్ చేయడంతో అవి వైరల్ అయ్యాయి. ఈ విషయం గమనించిన చిరంజీవి వెంటనే హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి ఫిర్యాదు చేసి, అనంతరం కోర్టును ఆశ్రయించారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేలా డీప్‌ఫేక్ కంటెంట్ రూపొందించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చిరంజీవి విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## అయ్యప్ప మాలలో మందు తాగుతూ అడ్డంగా దొరికిపోయిన అయ్యప్ప!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

కొంతమంది భక్తులు అయ్యప్ప మాల ధారణ చేయడం మనందరికీ తెలిసిందే. ఎంతో పవిత్రతో, నిష్టతో 41 రోజుల పాటు కఠిన దీక్ష కోసం మాల ధారణచేస్తూ అయ్యప్పపై తమ భక్తిని చాటుకుంటుం టారు. అలాంటి అయ్యప్ప మాల ధరించిన ఓ వ్యక్తి మద్యం తాగుతూ అడ్డంగా తొరికిపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. దీంతో సదరు వ్యక్తిపై నెటిజన్లు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ జరిగిందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న ఈ వీడియోలో అయ్యప్ప మాల ధరించి ఉన్న ఓ వ్యక్తి గదిలో రహస్యంగా బీర్ తాగుతుండగా తోటి స్వాములు పట్టుకున్నారు. ఇదంతా వీడియో తీశారు. గదిలో కూర్చుని బీర్ తాగుతుండగా రూమ్?లోకి వచ్చిన మిగతా స్వాముల ను చూసి సదరు స్వామి ఒక్కసారిగా కంగారుపడి పోయాడు. తోటి స్వాములను చూడగానే ముఖాని దాచుకుంటూ అక్కడి నుంచి వెళ్లిపోయే ప్రయత్నం చేశాడు. కానీ అతడిని బయటకు వెళ్లకుండా ఆపేసిన తోటి స్వాములు.. మనిషివా పశువువా? ఇదేం బుద్ధి తక్కువ వ్యవహారం? మద్యానికి దూరంగా ఉండలేకపోతే మాల తీసేయాలి. అంతే తప్ప ఇదా పద్దతి? అంటూ మండిపడ్డారు.

## దేశవ్యాప్తంగా ఎస్ ఐ ఆర్, అమలుపై నేడు ఈసీ కీలక ప్రకటన?




**న్యూఢిల్లీ/ హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

త్వరలో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా పై స్పెషల్ ఇంటెన్సీవ్, రివిజన్, అమలు చేయాలని ఎన్ని కల సంఘం నిర్ణయించింది, ఇందుకోసం సోమవారం ప్రకటించనుంది, ఫస్టు ఫేజ్ లో పది రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్ ను అమలు చేయనున్నారు. క్రతువులో భాగంగా వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఈ ప్రక్రియ చేపడుతున్నారు. ఈరోజు సాయంత్రం గం. 4:15 కు జరగనున్న విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన ప్రకటన వెలువడే అవకాశం ఉంది. గత గురువారం ముగిసిన రెండు రోజుల ప్రధాన ఎన్నికల అధికారుల (CEOలు) సమావేశం తర్వాత, భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు ప్రకటించింది. న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ మేనేజ్‌మెంట్ లో జరిగిన ఈ సమావేశంలో (సర్) ప్రక్రియ కోసం సన్నాహాలను ఖరారు చేయడానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సీఈవో లు సమావేశమయ్యారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు అత్యంత కీలకమైన, కచ్చితమైన, సమగ్రమైన ఓటరు జాబితాలను నిర్ధారించడంపై ఆ సమావే శంలో దృష్టి సారించారు. దీనికి సంబంధించిన ఆవశ్యకతను ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, చెప్పారు.

## కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్లు, (138) దరఖాస్తులు స్వీకరించారు.





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 27, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరవే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్లు, (138) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## మేడ్చల్ ఎక్సజ్ యూనిట్ పరిధిలోని 118 వైన్స్ షాప్ టెండర్ లకు గాను ఈరోజు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి అడిషనల్ కలెక్టర్ శ్రీ రాధిక గుప్తా ఆధ్వర్యంలో మల్కాజ్ గిరి యూనిట్ పరిధిలోని 88 వైన్స్ షాప్ లకు గాను డ్రా తీయడం జరిగింది...






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 27 మేడ్చల్ ఎక్సజ్ యూనిట్ పరిధిలోని 118 వైన్స్ షాప్ టెండర్ లకు గాను ఈరోజు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి ఆధ్వర్యంలో డ్రా తీయడం జరిగింది మరియు మల్కాజ్ గిరి యూనిట్ పరిధిలోని 88 వైన్స్ షాప్ లకు గాను మేడ్చల్ మల్కాజ్ గిరి అడిషనల్ కలెక్టర్ శ్రీ రాధిక గుప్తా ఆధ్వర్యంలో డ్రా తీయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో రంగారెడ్డి ఎక్సజ్ డిప్యూటీ కమీషనర్ మరియు అసిస్టెంట్ కమీషనర్ మేడ్చల్ ఎక్సజ్ సూపరింటెండెంట్, మల్కాజ్ గిరి ఎక్సజ్ సూపరింటెండెంట్ మరియు ఇతర ఎక్సజ్ అధికారులు సిబ్బంది ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతగా పూర్తి చేయడం జరిగింది..

## రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ( ఐ పి ఎస్) ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా, జవహర్ నగర్ పోలీస్ ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.





నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ అక్టోబర్ 27 నాడు ఉదయం 10 గంటలకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ( ఐ పి ఎస్) ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా, జవహర్ నగర్ పోలీస్ ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సైకిల్ ర్యాలీ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి, ఫైరింగ్ కట్ట వరకు, పోలీస్ అమరవీరులకు, నివాళులు అర్పిస్తూ నినాదాలు తో కొనసాగింది. ఈ సందర్భంగా జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదయ్య మాట్లాడుతూ, రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు, పోలీసు అమరవీరుల వారోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామని, విధి నిర్వహణలో అమరులు అయినటువంటి పోలీసుల, ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని తెలిపారు.. ఈ ర్యాలీలో జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైదయ్య, ఎస్సైలు, ఇద్రిస్ అలీ, రాము నాయక్, వేణుమాధవ్, మౌనిక, జవహర్ నగర్ పోలీస్ సిబ్బంది, జవహర్ నగర్ లోని పలు స్కూల్ల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు....

## మొదటి కార్తీక సోమవారం రోజు రమేష్ శర్మ పూజారితో పూజ చేయించుకున్న లంబాడాల లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్





**హనుమకొండ జిల్లా అక్టోబర్ 27 న్యూస్**

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం రమేష్ పూజారితో పూజ చేయించుకున్న లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, మరియు జయంతి జవహర్ లాల్, యమున రాజు నాయక్, గ్రామ ప్రజలు మొదలైన వారు పూజా కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందడం జరిగింది పూజా చేసి ఆశీర్వాదాలు ఇచ్చిన పూజారికి రమేష్ పూజారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న గ్రామ ప్రజలు

## హంటర్ రోడ్ లోని మెడికవర్ ప్రైవేట్ ఆసుపత్రిలో మరోసారి ఠాగూర్ సినిమా సీన్ రిపీట్

### మృతి చెందిన వ్యక్తికి ట్రీట్మెంట్ చేస్తున్నామంటూ రెండు లక్షలు వసూలు చేసిన ఆసుపత్రి యాజమాన్యం

**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

చెన్నారావుపేట మండలం కి చెందిన మహేష్ అనే వ్యక్తి నిన్న గడ్డి మందు తాగి మెడికేవర్ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా.. తమ కుమారుడు నిన్న మృతి చెందిన ఆ విషయం తమకు తెలియకుండా.. నిన్న లక్ష రూపాయలు ఈరోజు లక్ష రూపాయలు వసూలు చేశారని మృతుడి బాధితులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు ది విషయం బయటికి వెళ్లడంతో అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది బంధువులను మభ్యపెట్టి మృతి దేహాన్ని ఇస్తాము మిగిలిన డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని కుటుంబీకులు తెలిపారు ఇటీవల కాలంలో మెడికవర్ ప్రైవేట్ ఆసుపత్రిలో వరుసగా ఇటువంటి ఘటనలు జరుగుతున్న జిల్లా వైద్య శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.




## ఉన్నత స్థాయి స్వతంత్ర కమిటీతో విచారణ చేయించాలి

కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై ఉన్నత స్థాయి స్వతంత్ర కమిటీతో విచారణ చేయించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు తమిళనాడు తెలుగు యువశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఫిర్యాదు చేశారు. రోడ్డు రవాణా,రహదారులమంత్రిత్వ శాఖ,భారత జాతీయరహదారుల అథారిటీ ప్రత్యక్ష పర్యవేక్షణలోని వాహన భద్రత, రహదారి మౌలిక సదుపాయాలు,అమలులో తీవ్ర వైఫల్యాలను కర్నూలు ప్రమాదం నొక్కి చెబుతోందని పేర్కొన్నారు. నియంత్రణా లోపాలు దర్యాప్తు చేయడానికి, నేర, సాంకేతిక బాధ్యతను పరిష్కరించడానికి, ప్రజా నివేదికను సమర్పించడానికి 15 రోజుల్లోపు మోర్త్, ఫోరెన్సిక్ నిపుణులు,బాధితుల ప్రతినిధులతో ఉన్నత స్థాయి స్వతంత్ర విచారణను ఏర్పాటు చేయాలని కోరారు.

# నెక్సన్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





భద్రాచలం నివాస్ న్యూస్ అక్టోబర్ 27

భద్రాచలం బ్రిడ్జి రోడ్ నందు ఎస్ ఎల్ బి టి పెయింట్స్ అండ్ జనరల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వెంకటరావు , రాష్ట్ర అటవీశాఖ డెవలప్మెంట్ చైర్మన్ పోదేం వీరయ్య పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ నందు ఎస్.ఎల్.బి.టి పెయింట్స్ / జనరల్ వారు "నెక్సన్ షోరూం" ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ వేడుకలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , రాష్ట్ర అటవీ శాఖ డెవలప్మెంట్ చైర్మన్ పొదేం వీరయ్య పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భద్రాచలంలో టెక్నాలజీతో కూడుకున్న "నెక్సన్ షోరూం" ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎల్బీటీ అధినేతలు సెట్టి వేణు, భూమా తేజ లు ఎమ్మెల్యే వెంకటరావు కి, పోదాం వీరయ్య కి శాలువతో సత్కరించారు. అనంతరం పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, బంధువులు ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# యు.డైస్ వివరాల నవీకరణ బాధ్యత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులదే: జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఐ.ఏ.ఎస్.






నివాస్ న్యూస్ కొత్తగూడెం

జిల్లాలోని ప్రతి పాఠశాల వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యు.డైస్ 2025 - 26 వివరాలను నవీకరించడం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సోమవారం జెడ్పీహెచ్ఎస్ ఆనందఖనిలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛ,హరిత పాఠశాల రేటింగ్స్ (శుభ్ర హరిత పాఠశాల మూల్యాంకనం) మరియు యు.డైస్ 2025-26 శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ పాల్గొని మాట్లాడుతూ..యు - డైస్ వివరాలను సక్రమంగా నమోదు చేయకపోతే జిల్లాకు పనితీరు ర్యాంకు తగ్గిపోతుంది. విద్యుత్,త్రాగునీరు, మరుగుదొడ్లు,వీల్‌చైర్ ర్యాంపులు వంటి సదుపాయాలను ఖచ్చితంగా పరిశీలించి నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ లేదా త్రాగునీటి సదుపాయం లేని పాఠశాలలు వెంటనే అవసరమైన దరఖాస్తులు సమర్పించి యు - డైస్‌లో వివరాలు అవ్‌లోడ్ చేయాలని సూచించారు.మరుగుదొడ్లు నిర్మాణ దశలో ఉన్న పాఠశాలలు నిర్మాణంలో ఉన్నాయి,అనే దశలో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను సి.ఆర్.పి.లు పర్యవేక్షిస్తూ కాంప్లెక్స్ హెచ్ ఎం లకు సమాచారం ఇవ్వాలని, పాఠశాల స్థాయి వివరాల బాధ్యతను కూడా వారు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా విద్యాధికారి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ..జిల్లా స్థాయిలో స్వచ్ఛ,హరిత పాఠశాలల ఎంపికలో భాగంగా నాలుగు మరియు ఐదు నక్షత్రాల రేటింగ్ పొందిన 486 పాఠశాలలను గుర్తించి,వాటిని 90మంది కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు కేటాయించి ఈ నెల 31వ తేదీలోపు పరిశీలించి వివరాలు వెబ్ సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. ఉప కలెక్టర్ సౌరభ్ శర్మ ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ... మూల్యాంకనం అనంతరం జిల్లా స్థాయిలో 8 పాఠశాలలను ఎంపిక చేసి అవార్డులు అందజేస్తామని తెలిపారు.యు - డైస్ మరియు స్వచ్ఛ, హరిత పాఠశాల వివరాలను పరస్పరం అనుసంధానం చేసి పాఠశాలలో ఉన్న సదుపాయాలను నిజమైన రీతిలో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు ఎస్.కె. సైదులు, సతీష్ కుమార్, నాగరాజ శేఖర్, జిల్లా విజ్ఞాన అధికారి సంపత్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.పి.లు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలపై నివేదికలు ఇవ్వాలని సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27

తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలపై నివేదికలు ఇవ్వాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న హామీల అమలుకు ఎంత ఖర్చవుతుంది? ప్రభుత్వంపై పడే అదనపు ఆర్థిక భారమెంత? నిధులను ఎలా సమకూర్చాలి వంటి అంశాలపై రోడ్‌మ్యాప్ రూపొందించాలని సూచించారు. ఈ నివేదికల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణను ప్లాన్ చేసుకోవచ్చని భావిస్తున్నట్లు సమాచారం. కాగా కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తి కావొస్తున్న సందర్భంగా కొత్త పథకాలు అమలు చేసే ఛాన్స్ ఉంది.

# భక్తి శ్రద్ధలతో కార్తీక మాస మొదటి సోమవారం జరుపుకున్న భక్తులు: ఈ ఓ యన్.రజనీ కుమారి

## శివనామ స్మరణతో గణేష్ టెంపుల్ ఆలయ ప్రాంగణం



నివాస్ న్యూస్ కొత్తగూడెం

దేవాదాయ ధర్మాదాయ శాఖభద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణం శ్రీవిజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీకమాసము శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వారికి ప్రతిరోజు భక్తుల గోత్ర నామములచే మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు నిర్వహించబడుచున్నవి... కార్తీక మాస మొదటి సోమవారం విశేషాన్ని పురస్కరించుకొని స్వామివారికి వేకువజామునే మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము నిర్వహించబడినది అని కార్యనిర్వహణాధికారి యన్.రజనీ కుమారి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేకువజామున కార్తీక దీపాలు వెలిగించుకుని అభిషేకంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారిని అమ్మవారిని దర్శించుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను పూర్తి నిబద్ధతతో బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు...





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 27 సోమవారం మధ్యాహ్నం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ల్యాండ్ సర్వీస్ ప్రత్యేక నిధి మరియు అట్రాసిటీస్ పైన జరిగిన సమీక్ష సమావేశానికి డిసిపి కోటిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరైనారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఏసీపీ ల వద్ద ఇప్పటివరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతిని అడిగి, పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని కొన్ని ముఖ్యమైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను అడిగి తెలుసుకుని, సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని, అలాగే విచారణ దశ లో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాధితులకు అందజేసే రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపుల విషయంలో రాష్ట్రంలోనే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రస్థానంలో నిలిచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విషయంలో అధికారులు, పోలీసుల కృషి ప్రశంసనీయమని చైర్మన్ అన్నారు. అలాగే, తర్వాతి లబ్ధిదారుల వివరాలను త్వరగా రూపొందించాలని సూచించారు. "మానవసేవే మాధవసేవ", "సమాజమే దేవాలయం", "పేదవాడే దేవుడు" అని – "నేను" అని కాకుండా "మనం" అనే నినాదంతోనే వ్యవస్థలో ముందుకు పోగలమని, ఇందుకు అందరి కృషి, సహకారం అవసరమని తెలుపుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పూర్తి నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మల్కాజ్గిరి టి శ్యాంప్రకాష్, ఆర్డీఓ కీసర కేవీ ఉపేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి జి వినోద్ కుమార్, జిల్లా ఎస్టీ డెవలప్మెంట్ అధికారి ఎన్ పద్మజ, పిడిఎస్సి కార్పొరేషన్ బాబు మోజస్, జి ఎం డి ఐ సి డి వినయ్ కుమార్, పిడి హౌసింగ్ పివి రమణమూర్తి, ఏసీపీలు, పాల్గొన్నారు.....

# వేగవంతంగా పడమటి ఆంజనేయస్వామి. కోనేరు పునరుద్ధరణ పనులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలోని సుప్రసిద్ధ పడమటి ఆంజనేయ స్వామి కోనేరు పునరుద్ధరణ, సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మంత్రి వాకిటి శ్రీహరి దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పనులు చేయిస్తున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల నాటికి కోనేరును అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు. గతంలో పూడికతో, పిచ్చిమొక్కలతో ఉన్న కోనేరును ప్రస్తుతం శుభ్రం చేసి, పునరుద్ధరణ పనులు చేపట్టారు.

# జల్,జంగల్,జమీన్ ఉద్యమ నేత కొమురం భీమ్

## తెలుగు ఉపన్యాసకులు,సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్...



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా. జక్లేర్ గ్రామం. ఆదివాసులు ఆరాధ్య దైవంగా కొలవబడుతున్న పోరాట యోధుడు జల్, జంగల్,జమీన్ అనే నినాదంతో ఆదివాసుల హక్కుల కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మన్యం,గోండు వీరుడు కొమురం భీమ్ అని తెలుగు ఉపన్యాసకులు, సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ కొమురం భీం తెలంగాణలోని గో%శీ%డుల ఆదివాసి సమాజానికి చెందిన వీరుడని ఆయన బ్రిటిష్ పాలనతో పాటు హైదరాబాద్ నిజాం రాజ్యంలో ఆదివాసి గిరిజనులకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారని ఆదివాసుల భూములను ఆక్రమించే జమీందారులు,అరణ్యాధికారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆయుధపూర్వక పోరాటం చేశారన్నారు.నిజాం పాలనలో ఆదివాసులు పశువులను అడవులలో మేపితే వాటిపైన పన్ను విధించడానికి ఆదివాసులందరినీ ఒకే తాటిపై తీసుకువచ్చి వాళ్లు ఏదైతే ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ పరిసరాల్లో ఆయన నాయకత్వంలో గిరిజన తెగలను ఐక్యం చేసి స్వాభిమాన గెరిల్లా యుద్ధం చేశారని తెలిపారు.కొమురం భీం పోరాటం కేవలం భూ హక్కులకే పరిమితం కాకుండా స్వాతంత్ర్యం,సమానత్వం, స్వయం ప్రతిపత్తి కోసం సాగిందని ఆయన త్యాగం తెలంగాణ ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించిందన్నారు.ఆదివాసుల హక్కుల కోసం వారి స్వేచ్ఛ,స్వతంత్రం కోసం ఎంతగానో కృషిచేసిన ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా స్మరించుకుంటూ,వారి పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అరుణ, లక్ష్మి,నర్మద,భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ అడ్జస్ట్మెంట్ లో జరిగిన అసంబద్ధతలను సరిచేయాలని భద్రాద్రి జిల్లా టి.ఎస్ యుటిఎఫ్ డిమాండ్

నివాస్ న్యూస్ కొత్తగూడెం



టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ సర్దుబాటులో చోటుచేసుకున్న అసంబద్ధతలను సరిచేయాలని కోరుతూ జిల్లా విద్యాధికారి నాగలక్ష్మి ను కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.రాజు,జిల్లా అధ్యక్షుడు బి.మురళీ మోహన్,ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ సంయుక్త కార్యదర్శి ఎన్.కృష్ణ,జిల్లా కార్యదర్శులు ఎస్.కే. పాషా,కే.గంగాధర్, ఉపాధ్యాయ సంక్షేమ సంఘం జిల్లా సమన్వయకర్త టీ. దాసు,క్రీడా సమన్వయకర్త మంజీలాల్, అన్నపురెడ్డిపల్లి బాధ్యులు బి.వీరు తదితరులు పాల్గొన్నారు.

# 111ఆదివాసి చెంచు గిరిజనుల సామూహిక వివాహాలు పవిత్రంగవర్నర్



నాగర్ కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 27

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఆదివారం, వనవాసి కళ్యాణి పరిషత్, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 111 మంది ఆదివాసి చెంచు గిరిజనుల సామూహిక వివాహం జరిగింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వారి సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం ఈ వివాహాలు జరగడం సంతోషకరమని, దేవుని ఆశీస్సులు వారికి ఉంటాయని, జీవితాంతం సుఖసంతోషాలతో ఉండాలని గవర్నర్ ఆకాంక్షించారు. నల్లమల ప్రాంత ఆదివాసి చెంచు గిరిజనులను మరోసారి కలుస్తానని తెలిపారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27



తెలంగాణలో మద్యం దుకాణాల ఎంపిక కోసం లాటరీ ప్రక్రియ ప్రారంభ మైంది ఆయా జిల్లాల కలెక్టర్ల సమక్షంలో డ్రా తీస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు 95, 137 దరఖాస్తులు వచ్చిన సంగతి పాఠకులకు తెలిసిందే, ఈ దరఖాస్తులకు డ్రా పద్ధతిలో లైసెన్స్ ల ఎంపిక జరుగుతుంది మద్యం దుకాణాల లైసెన్సుల జారీకి అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఈ నెల 27వ తేదీన సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి నేతృత్వంలో లాటరీ తీసి, మద్యం దుకాణాలను కేటాయించేందుకు ఏర్పాట్లు చేసారు.జిల్లాలో మేడ్చల్, మల్కాజిగిరి రెండు యూనిట్లు ఉండగా, సోమవారం ఉదయం 11 గంటలకు జిల్లా గెజిట్ లో ప్రచురించిన దుకాణాల క్రమ సంఖ్య ప్రకారం డ్రా తీస్తున్నారు. మల్కాజిగిరి, మేడ్చల్ రెండు యూనిట్లుగా విభజించారు. మేడ్చల్ యూనిట్ లో 118 షాపులకు గాను 5,168 దరఖాస్తులు రాగా, మల్కాజిగిరి యూనిట్ లో ఉన్న 88 షాపులకు 6,063 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 206 షాపులకు 11,231 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అయితే దీనిని బట్టి చూస్తే తక్కువ మద్యం షాపులు కలిగి ఉన్న మల్కాజ్ గిరి జిల్లాలో ఎక్కువ దరఖాస్తులు, ఎక్కువ సంఖ్యలో మద్యం షాపులు కలిగి ఉన్న మేడ్చల్ జిల్లాకు తక్కువ దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోంది.

## కూర వండలేదని అడిగినందుకు భార్య ఆత్మహత్య



**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

తెలంగాణ జగిత్యాల జిల్లాలో ఇంట్లో కూర వండలేదని భర్త ప్రశ్నించడంతో మనోజ (27) అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. తొమ్మిదేండ్ల క్రితం సుధాకర్‌తో వివాహం జరిగిన ఈమెకు ముగ్గురు పిల్లలున్నారు. అక్టోబర్ 25 రాత్రి భోజనం సమయంలో కూర లేకపోవడంతో ఎందుకు వండలేదని ప్రశ్నించాడు. దీంతో ఆమె బెడ్రూంలోకి వెళ్లి గడియవేసుకుంది. తలుపు ఎంత కొట్టినా తీయకపోవడంతో స్థానికుల సాయంతో పగులగొట్టి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## దేశవ్యాప్తంగా విద్యార్థుల్లేని పాఠశాలలు 8,000



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

వాటిలో 20 వేలకు పైగా ఉపాధ్యాయులు దిల్లీ దేశవ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్స రంలో దాదాపు 8వేల పాఠశాలల్లో ఒక్క విద్యార్థీ చేరలేదు. ఈ తరహా పాఠశాలలున్న రాష్ట్రాల్లో ప్రథమ స్థానంలో పశ్చిమ బెంగాల్, తర్వాతి స్థానాల్లో తెలంగాణ, మధ్యప్రదేశ్ ఉన్నాయని కేంద్ర విద్యా శాఖ వెల్లడించింది. ఒక్క విద్యార్థి చేరని ఈ పాఠశాలల్లో 20,187 మంది ఉపాధ్యాయులు పని చేస్తుండటం గమనార్హం. దేశవ్యాప్తంగా 33 లక్షల మంది విద్యార్థులు ఒకే టీచరున్న పాఠశాలల్లో చదు వుతున్నారు. ఈ తరహా పాఠశాలల్లో ప్రథమ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉండగా తర్వాతి స్థానాల్లో ఉత్తర్ ప్రదేశ్, ఝూర?ండ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ ఉన్నాయి

## డీసీపీ చైతన్య, గన్‌మెన్‌ను పరామర్శించిన డీజీపీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

హైదరాబాద్ కాల్పుల ఘటనలో డీసీపీ చైతన్య, గన్‌మెన్ మూర్తిల ధైర్యసాహసాలను డీజీపీ శివధర్‌రెడ్డి అభినందించారు. ఆదివారం చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఇద్దరి ఆరోగ్యం నిలకడగా ఉందని సోమవారం డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. నిందితుడు అన్సారీకి కూడా శస్త్రచికిత్స జరిగిందని అతని పరిస్థితి కూడా నిలకడగా ఉందని పేర్కొన్నారు. వీరితో పాటు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కూడా ఉన్నారు.

## రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

అమరావతి బ్యూరో : విజయవాడలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనం నిర్వహణ విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న దుర్మార్గమైన కులదురహంకార వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలని దళిత, గిరిజన ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు కలిసి సామాజిక న్యాయ మహాశిల్పం (అంబేద్కర్ స్మృతివనం) ఆవరణను సోమవారం సందర్శించారు. చెత్తాచెదారం, వ్యర్థాలతో కూడిన అక్కడి పరిసరాలు, పరిస్థితులను చూసి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. సామాజిక స్ఫూర్తి మహా శిల్పం ఆవరణ నిర్వహణను ప్రభుత్వం గత 16 నెలలుగా గాలికి వదిలేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రపంచానికి దశ దిశ చూపిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదన్నారు. జై భీమ్‌రావు భారత్ పార్టీ అధికార ప్రతినిధి కొండలరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచే అంబేద్కర్ మహా శిల్పానికి విద్యుత్ దీప కాంతులు లేకుండా చీకటి మయం చేశారన్నారు.

## నేడు తెలంగాణ వ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల డ్రా ప్రక్రియ

మద్యం షాపుల డ్రా ఏర్పాట్లు పూర్తి

34 కేంద్రాల్లో జిల్లాల వారిగా కలెక్టర్ల చేతుల మీదుగా డ్రా

| జిల్లా | షాపులు | దరఖాస్తులు | డ్రా కేంద్రాలు |
| --- | --- | --- | --- |
| అదిలాబాద్ | 40 | 771 | రత్నా గార్డెన్ మావాల |
| అసిఫాబాద్ | 32 | 680 | కలెక్టర్ కాంప్లెక్స్ |
| మంచిర్యాల | 73 | 1712 | పివిఆర్ గార్డెన్ |
| నిర్మల్ | 47 | 3002 | కలెక్టర్ కాంప్లెక్స్ |
| హైదరాబాద్ | 82 | 3201 | డా. జగ్జీవన్‌రాం భవన్ |
| సికంద్రాబాద్ | 97 | 3022 | బంజారీహిల్స్ |
| జగిత్యాల | 71 | 1966 | విరూపాక్షి గార్డెన్ |
| కరీంనగర్ | 94 | 2730 | కలెక్టర్ కాంప్లెక్స్ |
| పెద్దపల్లి | 77 | 1507 | స్వరూప గార్డెన్ |
| సిరిసిల్ల | 48 | 1381 | కలెక్టర్ కాంప్లెక్స్ |
| ఖమ్మం | 122 | 4430 | సిక్వెల్ క్లబ్ |
| కొత్తగూడెం | 88 | 3922 | కొత్తగూడం క్లబ్ |
| గద్వాల | 36 | 774 | ఐడీఓసీ కాంప్లెక్స్ |
| మహబూబ్‌నగర్ | 90 | 2487 | కలెక్టర్ కాంప్లెక్స్ |
| నాగర్‌కర్నూల్ | 67 | 1518 | కలెక్టర్ కాంప్లెక్స్ |
| వనపర్తి | 37 | 757 | కలెక్టర్ కాంప్లెక్స్ |
| మెదక్ | 49 | 1920 | శ్రీ వెంకటేశ్వర కాంప్లెక్స్ |
| సంగారెడ్డి | 101 | 4432 | జెఎస్ఆర్ గార్డెన్, పంక్షన్‌హల్ |
| సిద్దిపెట్ | 93 | 2782 | సీసీ గార్డెన్ ,కరీంనగర్ రోడ్ |
| నల్లగొండ | 155 | 4906 | లక్ష్మీగార్డెన్ హైదరాబాద్ రోడ్ |
| సూర్యపేట్ | 99 | 2771 | కలెక్టర్ కాంప్లెక్స్ |
| భువనగిరి | 82 | 2776 | రాదాకృష్ణ ఫంక్షన్‌హల్ |
| కామారెడ్డి | 49 | 1502 | రేణుకదేవి కళ్యాణ మండపం |
| నిజామాబాద్ | 102 | 2786 | భారతి గార్డెన్ |
| మల్కాజ్‌గిరి | 88 | 5168 | పాలనీ కన్వెన్షన్ |
| మేడ్చల్ | 114 | 6063 | పాలనీ కన్వెన్షన్ |
| సరూర్‌నగర్ | 134 | 7845 | మల్లిక కన్వెన్షన్ |
| శంషాబాద్ | 100 | 8536 | మల్లిక కన్వెన్షన్ |

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

మొత్తం 2620 మద్యం దుకాణాలకు ఈరోజు ఉదయం 11 గంటలకు, జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా ప్రారంభంకానున్న డ్రా ప్రక్రియ

## నీటి గుంతలో పడి అక్కాచెల్లెళ్లు మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

తెలంగాణ హైదరాబాద్ ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు అక్కా చెల్లెళ్లు నీటి గుంతలో పడి ప్రాణాలు కోల్పోయారు. ఆదివారం సెలవు దినం కావడంతో తల్లిదండ్రులు ఊరెళ్లగా పశువులకు నీళ్లు తాపడానికి వెళ్లిన ఇద్దరు బాలికలు గుంతలో పడి మృతి చెందారు. అంకుషాపూర్‌కు చెందిన కొండల మల్లేష్ కుమార్తెలు హరిణి(16), గాయత్రి(13)లు గుర్తించారు. మృతి చెందిన కుమార్తెలను చూసి తల్లిదండ్రులు బోరున విలపించారు.

## జడ్పీహెచ్‌ఎస్ పెద్ద కిస్టాపురం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన : ఎయిర్‌పోర్ట్ ఉన్నత అధికారి గంగావత్ వెంకన్న



**నివాస్ న్యూస్ గార్ల**

గార్ల మండలం పెద్ద కిస్టాపురం జెడ్పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు మరియు నేషనల్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఎయిర్‌పోర్ట్ ఉన్నత అధికారి గంగావత్ వెంకన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎయిర్పోర్ట్ ఉన్నతాధికారి గంగావత్ వెంకన్న మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని, ఉన్నత విద్య కోసం సరైన దిశలో కృషి చేయాలని సూచించారు. కెరీర్ గైడెన్స్ పై వారికి విలువైన సూచనలు అందించి, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపుతూ వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల 161 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు వారి కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

మద్యం టెండర్ల ద్వారా ఈ ప్రభుత్వానికి రూ.3 వేల కోట్లు వచ్చాయి కదా.. అందులో సగం రూ.1500 కోట్లు ఆటో కార్మికులకు ఇచ్చి ఆదుకోండి ఆత్మహత్య చేసుకున్న 161 మంది ఆటో కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయాలి ఆటో సోదరులు ఆవేశంలో తప్పుడు నిర్ణయం

తీసుకొని ఆత్మహత్య చేసుకోవద్దు.. మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, ఆటో కార్మికులను కాపాడుకుంటాం - మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

## స్లీపర్ బస్సులపై ఆర్టీఏ తనిఖీలు 32 కేసులు నమోదు



**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

ఏసీ స్లీపర్ బస్సులలో జరుగుతున్న అక్రమాలపై రవాణా శాఖ తన తనిఖీలను ముమ్మరం చేసింది. ఆదివారం రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఆర్టీఏ, డీటీసీ బృందాలు బస్సులను తనిఖీ చేయగా, మొత్తం 32 కేసులు నమోదు చేశారు. వాహనాల్లో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు లేకపోవడం, యూనిఫారం లేకుండా డ్రైవింగ్ చేయడం వంటి ఉల్లంఘనలను గుర్తించారు. ఈ కేసులకు సంబంధించి రూ.లక్షల్లో కాంపౌండింగ్ ఫీజు వసూలు చేశారు. రంగారెడ్డి జిల్లాలో 7 కేసులు, సౌత్ జోన్‌లో 11 కేసులు, ఈస్ట్ జోన్‌లో 3 కేసులు, ఇతర ప్రాంతాల్లో 11 కేసులు నమోదయ్యాయి

## తరతరాలకు స్ఫూర్తి.. కుమ్రం భీమ్ ఆశయాలను కొనసాగిద్దాం ప్రధాని మోదీ

- మన్ కీ బాత్'లో కుమ్రం భీమ్‌ను కొనియాడిన ప్రధాని మోదీ
- నిజాం దురాగతాలపై భీమ్ పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమన్న ప్రధాని
- ఆదివాసీ సమాజంపై చెరగని ముద్ర వేసిన యోధుడంటూ కితాబు
- భగవాన్ బిర్సా ముండా సేవలను గుర్తు చేసుకున్న ప్రధాని
- వందేమాతరం గీతానికి 150 ఏళ్లు.. వేడుకలకు పిలుపు
- 21వ శతాబ్దం భారత్-ఆసియాన్‌దేనని ఆసియాన్ సదస్సులో వ్యాఖ్య




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

ఆదివాసీ పోరాట యోధుడు కుమ్రం భీమ్ సాగించిన వీరోచిత పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. తన ధైర్యం, త్యాగంతో లక్షలాది మంది హృదయాల్లో, ముఖ్యంగా గిరిజన సమాజంలో ఆయన చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆదివారం జరిగిన 127వ 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ప్రధాని మోదీ.. నిజాం నిరంకుశ పాలనపై కుమ్రం భీమ్ చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "20వ శతాబ్దం ప్రారంభంలో స్వాతంత్ర్యం వస్తుందనే ఆశలు లేని సమయంలో హైదరాబాద్ ప్రజలు బ్రిటిష్ వారితో పాటు క్రూరమైన నిజాం దురాగతాలను కూడా భరించాల్సి వచ్చింది. పేదలు, ఆదివాసీలపై వర్ణనాతీతమైన దౌర్జన్యాలు జరిగాయి. వారి భూములను లాక్కుని, భారీగా పన్నులు విధించారు. ఎదురు తిరిగిన వారి చేతులు నరికేశారు. అలాంటి భయంకర పరిస్థితుల్లో, కేవలం 20 ఏళ్ల యువకుడైన కుమ్రం భీమ్ ఆ అన్యాయాన్ని ఎదిరించి నిలబడ్డాడు" అని వివరించారు.

# ప్రధాని మోదీపై హత్యకు కుట్ర? సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కథనం!

**చైనాలో ప్రధాని మోదీపై హత్యాయత్నానికి కుట్ర జరిగిందంటూ కథనం**
**ఈ కుట్రను భారత్, రష్యా నిఘా వర్గాలు భగ్నం చేశాయని వెల్లడి**
**కుట్ర వెనుక అమెరికా హస్తం ఉన్నట్టు అనుమానాలు**
**మోదీని తన కారులో ఎక్కించుకుని పుతిన్ హెచ్చరించినట్టు ప్రచారం**
**తిరిగి వచ్చాక మోదీ చేసిన వ్యాఖ్యలతో ఊహాగానాలకు బలం**
**ఆర్గనైజర్, మాతృభూమి కథనాలతో వెలుగులోకి వచ్చిన అంశాలు**



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

ప్రధాని నరేంద్ర మోదీపై బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన ఓ భారీ హత్య కుట్రను భారత, రష్యా నిఘా సంస్థలు సంయుక్తంగా అడ్డుకున్నాయని ఓ సంచలన కథనం వెలుగులోకి వచ్చింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా అమెరికాకు చెందిన ఓ స్పెషల్ ఫోర్సెస్ అధికారి అనుమానాస్పద స్థితిలో మరణించడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అందించిన అత్యంత కీలక సమాచారంతో ఈ కుట్రను ఛేదించినట్లు తెలుస్తోంది.

మలయాళ మీడియా సంస్థ 'మాతృభూమి', రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మౌత్ పీస్ ఆర్గనైజర్ కథనాల ప్రకారం, ఆగస్టు 31వ తేదీ రాత్రి ఢాకాలోని ఓ విలాసవంతమైన హోటల్‌లో అమెరికా స్పెషల్ ఫోర్సెస్ అధికారి టెరెన్స్ అర్వెల్ జాక్సన్ మృతదేహం లభ్యమైంది. బంగ్లాదేశ్ సైన్యానికి శిక్షణ ఇవ్వడానికి వచ్చానని అధికారికంగా చెప్పినప్పటికీ, అతని ప్రొఫైల్ నిఘా వర్గాలలో అనుమానాలు రేకెత్తించింది. అంతర్జాతీయంగా రహస్య ఆపరేషన్లలో అనుభవమున్న అంత సీనియర్ అధికారి సాధారణ శిక్షణ కోసం రావడం అసాధారణం. అదే సమయంలో భారత నాయకత్వంపై దాడికి సంబంధించి నిఘా వర్గాలకు కొన్ని సంకేతాలు అందాయి. దీంతో జాక్సన్ పర్యటన వెనుక మరో ఉద్దేశం ఉందని భావించారు.

ఇదే సమయంలో చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సమావేశం ముగిశాక రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని మోదీని తన అత్యంత భద్రత కలిగిన 'ఆరస్ లిమోసిన్' కారులోకి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఇద్దరూ సుమారు 45 నిమిషాల పాటు ఎలాంటి సహాయకులు లేకుండా రహస్యంగా చర్చించుకున్నారు. ఈ కారులోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ సిగ్నల్స్ చొరబడలేవు. సంభాషణలను రికార్డ్ చేయడం గానీ, ట్రాక్ చేయడం గానీ అసాధ్యం. మోదీపై జరుగుతున్న హత్య కుట్రకు సంబంధించిన కీలక సమాచారాన్ని పుతిన్ ఈ భేటీలోనే పంచుకున్నారని సమాచారం.

భారత నిఘా సంస్థ 'రా' రష్యాకు చెందిన ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వీస్ 'ఎస్‌వీఆర్' కొద్దిరోజులుగా ఢాకా కేంద్రంగా జరుగుతున్న అనుమానాస్పద కమ్యూనికేషన్లను పసిగట్టాయి. పుతిన్ హెచ్చరికతో అప్రమత్తమైన ఈ రెండు సంస్థలు సంయుక్తంగా రంగంలోకి దిగాయి. ఆగస్టు 30 రాత్రికే ముప్పును గుర్తించి, నిందితుల కదలికలపై నిఘా పెట్టి కుట్రను అమలు కాకముందే నిర్వీర్యం చేశాయి. ఆ మరుసటి రోజే జాక్సన్ అనుమానాస్పద స్థితిలో మరణించడం గమనార్హం.

చైనా పర్యటన ముగించుకుని భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత, ప్రధాని మోదీ 'సమీకాన్ ఇండియా' సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమయంలో చప్పట్లు కొడుతున్న సభికులను ఉద్దేశించి, "నేను చైనాకు వెళ్లినందుకు చప్పట్లు కొడుతున్నారా? లేక తిరిగొచ్చినందుకా?" అని నవ్వుతూ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారని ఆ కథనం గుర్తుచేసింది. తాను ఒక పెను ప్రమాదం నుంచి బయటపడ్డాననే విషయాన్ని ప్రధాని పరోక్షంగా ఆ వ్యాఖ్యల ద్వారా చెప్పారని కథనం విశ్లేషించింది. ప్రస్తుతం ఈ అంశాలు సోషల్ మీడియాలో, పలు డిజిటల్ వేదికలపై తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అనుసరిస్తున్న స్వతంత్ర విదేశాంగ విధానం, ముఖ్యంగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం, ఉక్రెయిన్ విషయంలో తటస్థంగా ఉండటం వంటివి అమెరికాకు తీవ్ర అసహనాన్ని కలిగిస్తున్నాయని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తమకు అనుకూలంగా లేని ప్రభుత్వాలను కూల్చడంలో అమెరికాకు చరిత్ర ఉందని, ఈ నేపథ్యంలోనే ఈ కుట్ర జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.


# మొంథా తీవ్ర వాయుగుండంగా మారింది ఎన్డీఆర్ఎఫ్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

ఆంధ్రప్రదేశ్ బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' వాయుగుండం సోమవారానికి తుఫానుగా మారుతుందని ఎన్టీఆర్ఫ్ కమాండర్ వెల్లడించారు. అలాగే మంగళవారంకు తీవ్ర తుఫానుగా మారనుందని తెలిపారు. దీని నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైందని,. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సహాయ సహకారాలు అందించడానికి ఎన్డీఆర్ఎఫ్ ఆరు బృందాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.

# మొంథా తుపాను ప్రభావం పై సచివాలయం నుంచి సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు



**అమరావతి నివాస్ న్యూస్అక్టోబరు 27**

మొంథా తుఫాన్‌పై ఆర్టీజీఎస్ లో అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ దూరంలో ఉన్న మొంథా తుఫాన్ 16 కి.మీ వేగంతో తీరాన్ని సమీపిస్తున్న తుఫాన్. ఈరోజు, రేపు కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచన గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు రేపు రాత్రికి తుఫాన్ తీరాన్ని తాకే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అధికారులు ప్రతీ గంటకు తుఫాన్ కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్న సీఎం చంద్రబాబు మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేష్‌కు సీఎం సూచన వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులకు చెప్పిన సీఎం సమీక్షకు పాల్గొన్న మంత్రులు లోకేష్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు

# టూత్ పేస్ట్ అనుకోని ఎలుకల మందు తిని చిన్నారి మృతి



**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

తెలంగాణ : ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గోవింద్ తండాలో విషాదం చోటుచేసుకుంది. ధారావత్ మానస (3) అనే చిన్నారి ఈనెల 17న తన ఇంట్లో బ్రష్ చేసుకుంటూ ఉండగా ఎలుకల మందు ట్యూబ్ కనిపించింది. అయితే పేస్ట్ తినే అలవాటు ఉండటంతో పేస్ట్ అనుకోని తింది. గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ఆసుపత్రికి ఆతరవాత వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించింది. అనంతరం హైదరాబాద్ లోని నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. ఈ ఘటనపై కేసు నమోదైంది.

# భావితరాలకు మంచి వాతావరణం ఇవ్వాలంటే మొక్కలు నాటాలి : ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్



**నివాస్ న్యూస్ పాల్వంచ**

పాల్వంచ కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎ టి ఈ సి జిల్లా అధ్యక్షులు మాళోత్ బాలు నాయక్ కార్తీక మాసంలో మొదటి సోమవారం ను పుష్కరించుకొని శివాలయంలో కిన్నెరసాని పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ డి.రాములు తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ..సమస్త మానవాళికి మనుగడకు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఏదైనా శుభకార్యం రోజు..ఒక మొక్క నాటి.. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. పిల్లలకు ఆస్తులతో పాటు మంచి వాతావరణం ఇవ్వాలంటే మొక్కలు నాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# విపత్తు సమయంలో అసత్య ప్రచారాలు మానుకోవాలి : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

రేపు రాష్ట్ర తీరాన్ని మొంథా తుఫాన్ తీరం దాటనున్న తరుణంలో కొంతమంది వ్యక్తులు కాకినాడ పరిసర ప్రాంతాలలో ఇప్పటికే తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది అన్నట్లుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ప్రస్తుతం కాకినాడ ప్రాంతంలో వాతావరణం ప్రశాంతంగా ఉంది. తుఫాన్ పరిస్థితిపై వాస్తవ సమాచారం కోసం దయచేసి కాకినాడ కలెక్టర్, కాకినాడ పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో వచ్చే సమాచారం, సూచనలు పాటించి అప్రమత్తతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

ద్వారా మద్యం దుకాణాలకు దరఖాస్తుల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.2854 కోట్ల ఆదాయం వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాల కోసం 95,137 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తుకు రుసుం రూ.3లక్షలు చొప్పున వసూలు చేశారు. 2023లో దరఖాస్తుల రుసుం రూ.2 లక్షలు ఉండగా.. రూ.2640 కోట్ల ఆదాయం వచ్చింది. తాజాగా రుసుం రూ.3లక్షలకు పెంచడంతో దరఖాస్తుల సంఖ్య భారీగా తగ్గినా గతం కంటే ఎక్కువ ఆదాయం వచ్చింది.


# రాష్ట్రం లో వర్ష సూచనల నేపథ్య ధాన్యం ప్రతి మొక్కజొన్న కొనుగోలు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు సీఎం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

రాష్ట్రంలో వర్ష సూచనల నేపథ్యంలో రాష్ట్రంలో ధాన్యం, పత్తి, మొక్క జొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం జరగకుండా.. ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోళు జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని అదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఈ రోజు సాయంత్రం 5 గంటలకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి,తుమ్మలనాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు.

# తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు అంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 27**

ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడండి. కూటమి పార్టీలకు చెందిన కేడర్ ఆయా ప్రాంతాల్లో సహాయ చర్యల్లో పాల్గొనాలి –మంత్రి నారా లోకేష్